RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

## రాములమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు..



పద్మ క్రాంతి, డిసెంబర్ 29, ( కల్వకుర్తి ప్రతినిధి )

కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ తల్లి కొండూరు రాములమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం హాజరై, స్వర్గీయ రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

## అధికారులను సన్మానించిన సర్పంచ్...



పద్మక్రాంతి, డిసెంబర్ 29, ( కల్వకుర్తి ప్రతినిధి ):

వెల్దండ మండల పరిధిలోని రాగాయిపల్లి గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన సామ వెంకటయ్య సోమవారం మండల కేంద్రంలోని ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి, తాసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డిలను ఆయన శాల్వాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సర్పంచ్ అంటే ఎంతో ఉన్నతమైన పదవి అని బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ సామ వెంకటయ్య మాట్లాడుతూ పాలనలో ఏమైనా లోతు పాట్లు ఉన్నట్లయితే వాటిని సవరించే దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, గ్రామస్తులు ఉన్నారు.

## రేపు మాడుగులకు సుంకిరెడ్డి రాక



మాడుగుల,పద్మక్రాంతి (డిసెంబర్ 29)

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టాస్క్ సి ఓ ఓ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాడుగులకు రానున్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రాఘవేందర్ రెడ్డి సందర్శిస్తారు. నేడు చివరి రోజు కావడంతో హాజరవుతున్నట్లు మాడుగుల ఐక్యత ఫౌండేషన్ ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి తెలిపారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...

పద్మక్రాంతి, డిసెంబర్ 29, (కల్వకుర్తి ప్రతినిధి):



హైదరాబాదులోనీ ఫుడ్ కమిషన్ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నీ సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి రెడ్డి,ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పేదలు,అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. ముఖ్యంగా పీడీఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కమిషన్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, తాను కూడా అవసరమైన సహకారం అందిస్తానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ శైలజా, త్రిలేశ్వరరావు రావులకు శుభాకాంక్షలు

- పీర్జాదిగూడ డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన రాకుండా చూడండి
- డిప్యూటీ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన జగదీశ్వర్ రెడ్డి, కెవి గౌడ్

పీర్జాదిగూడ, డిసెంబర్ 29, (పద్మక్రాంతి):



మాజీ కోఆప్షన్ సభ్యులు, వెంకటరమణ హిల్స్ కాలనీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటరమణ హిల్స్ కాలనీ సెక్రటరీ కె వి గౌడ్ కాంగ్రెస్ నాయకులు యాచారం మహేష్ తదితరులు పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వరరావు కు వీడ్కోలు చెబుతూ, కొత్త డిప్యూటీ కమిషనర్ ఏ శైలజాకు కు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీర్జాదిగూడలోనే డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన వల్ల చుట్టుపక్కల కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏరోజుకారోజు చెత్తను శుభ్రపరచి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని నూతన డిప్యూటీ కమిషనర్ శైలజ కు విజ్ఞప్తి చేశారు.




### డిప్యూటీ కమిషనర్ శైలజకు శుభాకాంక్షలు తెలిపిన

# పీర్జాదిగూడ బిఆర్ఎస్ నేతలు

**పీర్జాదిగూడ ప్రజలకు ప్రత్యేక సమయం కేటాయించాలని జక్క వెంకట్ రెడ్డి విజ్ఞప్తి**

**మధ్యాహ్నం 02.30 నుండి సాయంత్రం 05.30 డిప్యూటీ కమిషనర్ అందుబాటులో ఉంటుంది**





పీర్జాదిగూడ, డిసెంబర్ 29 (పద్మక్రాంతి):

జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా ఏ.శైలజ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పీర్జాదిగూడ, మేడిపల్లి పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సమయం కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ సానుకూలంగా స్పందిస్తూ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మేడిపల్లి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మాధుసూదన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, మల్లం వెంకటేష్ గౌడ్, యాసారం శ్రీనివాస్, పాశం నరేందర్ రెడ్డి, బుల్లెట్ శంకర్, కోనేటి వెంకట్, అమర్ పటేల్, కిరణ్ నాయక్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## "క్రీడాకారులకు అండగా"ఎమ్మెల్యే జిఎంఆర్..

- జాతీయస్థాయి కోకో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ

పటాన్ చేరు,డిసెంబర్ 29,(పద్మక్రాంతి):



క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి కోకో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.





# మున్సిపల్ కమిషనర్ అదేశాలతో చిట్కూల్ మంజీరా నగర్‌లో మౌలిక వసతుల పరిశీలన

- డ్రైనేజీ సమస్యకు రెండు నెలల్లో పరిష్కారం.. రూ.30 నుండి 40 లక్షల అంచనా వ్యయం
- డ్రైనేజీ ఔట్‌లెట్ రూట్ మ్యాప్ అందిస్తే 2026 జనవరి 20లోపు పనులు ప్రారంభం - "డీఈ నర్సింహారాజు"
- మంజీరా కాలనీలో డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యపై "డీఈ" తో ప్రజా ప్రతినిధుల చర్చ.

పటాన్ చేరు, డిసెంబర్ 29,(పద్మక్రాంతి):

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కూల్ వార్డులో గల మంజీరా నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, వీధి లైట్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా డీఈ నర్సింహారాజు సోమవారం కాలనీలో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈ నర్సింహారాజు మాట్లాడుతూ, మంజీరా నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా అభివృద్ధి చేయాలంటే సుమారు రూ. 30 నుండి 40లక్షల వరకు అంచనా వ్యయం ఉండే అవకాశముందని తెలిపారు. డ్రైనేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలంటే మురుగు నీటి ఔట్‌లెట్ ఎక్కడ ఉందో క్లుప్తంగా వివరాలు అందిస్తే, దాని ఆధారంగా పూర్తి అంచనా రూపొందించి రెండు నెలల వ్యవధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నర్సింహారాజు.





**"మంజీరా నగర్ డ్రైనేజీ ఔట్‌లెట్‌పై డీఈతో ప్రజాప్రతినిధుల చర్చ"**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు,తాజా మాజీ ఎంపీపీ శ్రీశైలం తాజా మాజీ సర్పంచ్ రవి డీఈ నర్సింహారాజుతో మాట్లాడుతూ డ్రైనేజీ ఔట్‌లెట్ ఎక్కడ నుంచి ఎక్కడ వరకు ఉందో తెలియజేస్తూ, అంతేకాకుండా మంజీరా నగర్ కాలనీ వాసులకు మంచినీటి సరఫరా క్రమబద్ధంగా అందించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**మంజీరా నగర్ పార్క్‌ను అతి త్వరలో అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దుతాం."డీఈ నర్సింహారాజు"**

మంజీరా నగర్ కాలనీ పార్క్ అభివృద్ధిపై కూడా పూర్తి సహకారం అందిస్తాం. అలాగే పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, స్థానికులకు వ్యాయామానికి అనువుగా ఏర్పాట్లు చేయడంతో పాటు, పిల్లల కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని, పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటాం అని, ఈ పనులన్నింటిని కూడా రెండు నెలల్లో పూర్తి చేసి చూపిస్తామని డీఈ నర్సింహారాజు వెల్లడించారు.

మంజీరా నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై పూర్తి సహకారం అందింస్తామని అధికారులు, స్థానిక నాయకులు సానుకూలంగా స్పందించడంతో కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్న నమ్మకం వ్యక్తం చేశారు.







# సమృద్ధిగా యూరియా నిల్వలు

- పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరపాలి
- పాస్ బుక్ లో భూవిస్తీర్ణం మేరకు సరఫరా
- ఆఫ్ లైన్లో కూడా యూరియా అందించాలి
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

యాదాద్రి భువనగిరి, డిసెంబరు 28 (పద్మక్రాంతి) :

రాష్ట్రంలో పంటల సాగుకు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరపాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు యూరియా పంపిణీపై హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ క్రిష్ణారావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సవ్యసాచి గోష్, కార్యదర్శి కే. సురేంద్రమోహన్లతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సంధర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులకు ప్రణాళికబద్ధంగా పంపిణీ చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయబడిన జిల్లాల్లో యూరియా యాప్ ద్వారా పంపిణీపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పంపిణీలో అవకతవకలు జరుగకుండా ప్రత్యేక అధికారులను నియమించి రైతులకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతుల ఫిర్యాదుకు రాష్ట్ర స్దాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 599 5770 ఏర్పాటు చేశామని, జిల్లా స్థాయిలో కూడా హెల్ప్ లైన్ నంబరును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంపిణీలో రైతు పట్టాదారు పాస్ బుక్ లో నమోదైన భూవిస్తీర్ణం మేరకు అవసంమైన యూరియా సరఫరా చేయాలని, మించి సరఫరా చేయొద్దని సూచించారు. యాప్ ద్వారా కాకుండా ఆఫ్ లైన్లో కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యాప్ క్యూఆర్ కోడ్ ను పంపిణీ కేంద్రంలో ప్రదర్శించి యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్లకుండా చూడాలన్నారు. ప్రతిరోజు పంపిణీ చేసిన యూరియా వివరాలు నిల్వల వివరాల నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో తెలుగు తేజాల ప్రతిభ.

వార్సా, (పద్మక్రాంతి ప్రతినిధి):



వార్సా (పోలాండ్) వేదికగా జరిగిన 2025 ఫిడే ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో అద్భుత ప్రదర్శనతో దేశానికి పతకాలు సాధించిన తెలుగు క్రీడాతేజాలు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈఛాంపియన్ షిప్‌లో మహిళల విభాగంలో కోనేరు హంపి కాంస్య పతకాన్ని కైవసం చేసుకోగా, ఓపెన్ విభాగంలో తెలంగాణ యువ చెస్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి కాంస్య పతకం సాధించి దేశ గౌరవాన్ని పెంచారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు ఈ విజయాలు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని సీఎం ఆకాంక్షించారు. నైపుణ్యం, పట్టుదల, నిరంతర సాధనతో హంపి, అర్జున్‌లు సాధించిన ఈ విజయం అంతర్జాతీయ చెస్ వేదికపై భారత ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

